చరిత్ర చెరిపివేసుకోనే దెలా?

ఏటూరిపాటి అనంతరామయ్య

తల వంచుకొని వ్రాసుకుంటున్న ప్రిన్సిపాలుగారు ఎవరో మెల్లగా లోపలికి వచ్చి తన టేబులు మీద ఏదో పెట్టినట్లయి, మెల్లిగా తల పైకెత్తి చూశారు.

ఆయన తల పైకిలేస్తున్న క్రమంలో, ముందుగా బల్లమీదమాసి, నలిగి చుట్టగా చుట్టివున్న, ఒకప్పుడు బాగా తెల్లగా ఉండిన దళసరిపాటి కాగితం కనిపించింది.

తరువాత, తనకు సూటిగావున్న ఆ కాగితానికి సూటిగా, బల్లకవతల, దానికంటే మాసి, దుమ్ము కొట్టుకొనిపోయిన మనిషి. దాని రేగిన పీచుకంటె రేగిన జుట్టువాడు, దానికంటె మాసి నలిగిన గుడ్డలవాడు, దానిలాగే ఒకప్పుడు మిసమిసలాడుతూ వుండివుంటాడు అనిపించేవాడు. దానిలాగే తక్కువ వయసువాడు ఒకడు నిలబడి వున్నాడు.

దానిని చూడగానే సందేహమూ, అతనిని చూడగానే జాలి కలిగినట్లు, నొసలి మీదా, స్వరంలోనూ సూచిస్తూ "ఏమి భానుమూర్తీ, ఎప్పుడు రావటం?" అన్నారు.

భానుమూర్తి మాట్లాడకుండా ప్రిన్సిపాలుగారి మొహంలోకి చూశాడు.

ఆ చూపుతో కాగితం మీది సందేహం కాగితం సొంతదారు మీద కూడా కలిగింది ప్రిన్సిపాలుగారికి.

"నుంచునే వున్నావేమిటయ్యా కూర్చో. కులాసానా?" అన్నారు.

మనిషి కానీ, మనిషి తాలూకు చూపులు కానీ ఏమాత్రమూ కదలకుండా "తమతో పనుండి వచ్చానండీ— కూర్చుని మీ టైము పాడుచెయ్యను. మీరొక్క మాట సాయం చేస్తేచాలు." అన్నాడు

సాయం చెయ్యమంటున్నాడు కానీ, ఆ స్వరంలో అర్థింపు కనపట్టంలేదు. ఇదివరకు లా సార్లు సిఫార్సులకోసం అతను వచ్చాడూ, అడిగాడూ కానీ, ఆ అడగటానికీ, ఈ అడగటానికీ తేడా ఉన్నట్లు కనిపిస్తోంది.

"అదేమిటయ్యా, కొత్తగా అడుగుతున్నావు? నీకేంకావాలో దైర్యంగాఅడుగు నావల్లయ్యే దేవన్నా ఉంటే నేనెప్పుడు వెనుదీశాను నీకు?" అన్నారు.

"మరేమీ లేదండి. నేను ఈ కాలేజీలో తమ దగ్గర చదువుకున్నాను. ఆ మాట చెపుతూ ఇతని నడవడీ, స్వభావమూ ఆదర్శ ప్రాయమైనవి అంటూ తమరో సర్టిఫికెట్ ఇచ్చారు నేను చదువుకునేటప్పుడు. తరువాత కూడా తమరు నామీదెంతో దయ చూపించారు, చూపిస్తున్నారు. అందుకు నేనెంతో కృతజ్ఞుణ్ణండీ" అని ఇంకా ఏదో చెప్పబోతున్నాడు.

"అదేమిటి భానుమూర్తీ, నేను నా విధి నిర్వర్తిస్తున్నానేమో! అంతే కానీ, నీ పట్ల ప్రత్యేకంగా చూపించిందేముంది?" అన్నాడు ప్రిన్సిపాలుగారు పూర్వ విద్యార్థి వినయానికి సంతోషిస్తూ.

"అది కాదండీ, ఆ సర్టిఫికెట్ తమరు తీసేసుకోవాలి. క్షమించండి. నేనీ ఐదు సంవత్సరాలూ తమ కాలేజీలో చదివినట్లు రికార్డులో కూడా ఉండకూడదండీ. అంతే కాదండి, మీ టేబులు మీదున్నది నేను విద్యా ప్రవీణ యూనివర్సిటీ ఫస్టుగా ప్యాసైనట్లు యూనివర్సిటీ వాళ్ళిచ్చిన సర్టిఫికెట్టు. అది తమరు యూనివర్సిటీకి పంపికొని, పంపకుండా గాని యూనివర్సిటీ రికార్డుల్లోంచి కూడా నా పేరు తొలగిపోయేట్లు చెయ్యాలండి. ఇందుకెంత ఖర్చైనా సందేహించవద్దండి. నేను చచ్చిపోయే రకం కాదు. కనుక, ఎప్పటికైనా ఏదో విధంగా సంపాదించి, అప్పటికైనా వడ్డీతో సహా పట్టుకొచ్చి ఇస్తానండి.

"సార్, ఎన్నో సార్లడిగాను. ఎన్నో ఉపకారాలు చేశారు. ఇదాఖరిది. ఇంక మిమ్మల్నడగను. ఈ ఒక్కటీ చేసిపెట్టండి సార్" అన్నాడు ప్రాధేయపడుతూ.

ప్రిన్సిపాలుగారు పచ్చగా వుంటారంటారు. ఆ అనేవాళ్ళప్పుడు చూస్తే, అబ్బేకాదు, తెల్లగా ఉంటారంటారు.

అలా అయిపోయి "అదేమిటి భానుమూర్తీ, ముందు కూర్చో. ఏమి జరిగింది? వెంకన్నా, కాఫీ మంచినీళ్ళు పట్రా" అంటూ బెల్లు నొక్కారు.

* * *

ఆంధ్ర బ్రాహ్మణ కాఫీ, భోజనహోటల్ అన్న బోర్డువైపే చూస్తూ లోపలికి ప్రవేశిస్తూ గడప తగిలి ముందుకు పడబోయి కష్టం మీద నిలదొక్కుకుని "ఏమి సామీ, చూసుకు నడవవద్దా?" అన్న కౌంటరు వెనుక నిలబడ్డ నాయరు సానుభూతి గర్జనతో త్రుళ్ళపడి "పొరపాటైపోయింది సార్"

అంటూ నమస్కారం చేశాడు అతడు.

"వరవాలేదులే. ఏమి కథ?" అన్నాడు నాయరు.

అటు ఇటు బెదురు చూపులు చూస్తూ ఎవ్వరికీ వినబడటం లేదని రూఢిచేసుకుంటూ "పనేదైనా ఇప్పిస్తారా సార్?" అన్నాడు రహస్యం చెపుతున్నట్లు.

"పనెక్కణ్ణించి తేనయ్యా? తప్పుకో. పక్కకు తప్పుకో" అన్నాడు నాయరు. అప్పుడే అధికారమూ. వీళ్ళతో వేగలేక పోతున్నాన్రా బాబూ అన్న విసుగూ చూపిస్తూ. టిఫిన్ తిని వచ్చిన వాళ్ళ బిల్లులు అందుకుంటూ.

"అలా అంటే కాదు సార్. ఎలాగైనా మీరు పనిప్పించాలి" బ్రతిమాలాడు.

"పని లేదంటూ వుంటే. ఏ వూరు నీది?" అన్నాడు నాయరు. వాళ్ళకు చిల్లర తిరిగి ఇస్తూ.

ఆ 'ఏ వూరు నీది'లో లేదన్నా అడుగుతావేమిటన్న విసుగో. ఉద్యోగం ఇవ్వబోయేముందు వివరాలు తెల్సుకోవాలన్న లౌక్యమో. తేలకపోయినా. "ములకల్లంక సార్" అన్నాడు.

"ఏం ఇంట్లోంచి లేచిపోయొచ్చావా?" అన్నాడు నాయరు. ఆ ప్రశ్న అతని నోటి నుంచి ఈ పాటికి కొన్ని లక్షసార్లు వచ్చినట్లుగా వచ్చాయా మాటలు అతని నోటి నుంచి.

ఏట్లో కొట్టుకుపోతుంటే దొరికిన ఒక్క గడ్డిపోచనూ వదలగూడదన్నంత ఆత్రంగా "నేనేం చిన్నపిల్లవాణ్ణా సార్. అలా రావటానికి? పొట్టగడవకే. పెద్దాళ్ళతో చెప్పే వచ్చాను. మీరు దయ చూపించాలి." అన్నాడు.

అప్పటికి జనం కొంచెం పల్చబడ్డారు. అంచేత నాయరు కుర్చీలో కూర్చుంటూ "ఏం పన్చెయగలవబ్బా నువ్వు?" అన్నాడు.

మునిగిపోతున్నవాడు చెయ్యి పైకెత్తి నట్లు గిలగిల్లాడుతూ "ఏ పన్చెప్పినా చేస్తాన్ సార్. ఆఖరికి కప్పులు కడగమన్నా సరే" అన్నాడు.

నాయరు నిజంగా జాలిపడుతూ. "నిజానికి ఖాళీ ఏమీ లేదు. కాని. నిన్ను చూసి జాలి పట్టలేక పెట్టుకుంటున్నాను. ప్రొద్దుటే రెండిడ్లీ సాంబారూ. కాఫీ. రాత్రి టిఫినేమైనా మిగిలి వుంటే మిగతా వర్కర్సుతోపాటు వంచుకోగా వచ్చింది. మధ్యాహ్నం 12 గంటలకు భోజనం. సాయంకాలం నాలుగ్గంట్లకు టిఫిను. ఓ దోసె. కాఫీ. లేదా ఖరీదైంది నీకిష్టమైనదేదైనాసరే. రాత్రి హోటలు కట్టేసేముందు భోజనం. మొదటి నెల జీతం లేదు. రెండోనెల 10 రూపాయ లిస్తాను. మూడోనెల పదిహేను. ఆరునెల్ల దాకా మార్చను. ఆపైనింకా నువ్వుంటే. అప్పటి పరిస్థితినిబట్టి చూసుకుందాము. కాఫీ సెక్షనున్నప్పుడు కాఫీ సెక్షన్ లోనూ, మీల్స్ సెక్షనప్పుడు అందులోనూ— కప్పులూ. ప్లేట్లూ. గ్లాసులూ కడగటం. విస్తళ్ళు తియ్యటం- ఇది నీ అసలు డ్యూటీ. ఇది కాక. ఏది చెబితే అది చెయ్యాలి. ఏమి-ఇష్టమా?" అన్నాడు.

"ఇష్టం కాకపోవట మేమిటి సార్! నిజంగా మీ ఔదార్యానికి కృతజ్ఞుణ్ణి. మీ పరోపకార స్వభావం గురించీ. మీ దగ్గర పనిచేసే పనివాళ్ళ మీద తాము చూపే వాత్సల్యం గురించీ ఎందరో చెప్పుకొంటూంటె విని. ఆశపడి. వచ్చినందుకు నా వాంఛ విఫలం కాలేదు." అన్నాడు.

ఈ మాటలు వింటూ నాయరు ఆశ్చర్యంతో కళ్ళు పెద్దవి చేస్తూ "ఔనూ. అడగటం మర్చిపొయ్యాను. నువ్వేమైనా చదువుకొన్నావా?" అన్నాడు.

ఉద్యోగం దొరికింది. చదువు వచ్చునంటే ఇంకా మంచిదిస్తాడు కాబోలు. అనుకొంటూ. ఉత్సాహంతో, "ఔను సార్. యూనివర్సిటీ ఫస్ట్" అన్నాడు.

"ఏవిటీ. ఏ పరీక్షలో?" అన్నాడు మరింత ఆశ్చర్యపోతూ.

"విద్యా ప్రవీణలో సార్" అన్నాడు.

"విద్యా ప్రవీణా? ఏమదీ హిందీనా?" అన్నాడు నాయరు.

అరవ్వాళ్ళకు హిందీ అంటే పడదు. వెంటనే అతని సందేహాన్ని తుడిచెయ్యటం మంచిది అనుకుంటూ "కాదు సార్. పూర్తి సంస్కృతం. అది ఎమ్మేతో సమానంసార్. నిజానికంతకంటె గొప్పది" అన్నాడు.

నాయరు కుర్చీలోంచి లేచి నిల్చుని. మూర్తీభవించిన వినయంలా రెండుచేతులూ జోడించి "ఏమి స్వామీ. ముందే చెప్పకపోతిరి. మీరు సంస్కృతం చదువుకొన్న విద్వాంసులా" అని. "ఒరేయ్ కేశవా. ఇట్టారా. ఈ అయ్యవార్ని తీసుకుపోయి కడుపునిండా కర్డ్ వేయించి స్పెషల్ మీల్సు పెట్టించి తీసుకురా. కావలసినంత నెయ్యి వేయించు. రెండు స్వీట్సూ. రెండు హాట్సూ కూడా వేయించు. పోయిరండి. సామీ" అన్నాడు.

పొంగిపోయాడు. కుర్చీలమీద పడతానేమోనని ఎగిరి గంతు మాత్రం వేయలేదు. కాఫీ కప్పులు కడగటం తప్పిపోయింది. ఇంకేదో మంచి ఛాన్సిస్తాడన్న హుషారులో. అప్పటిదాకా ఎంతో ఆకలి

కాలమ్ దాటని కథ

నో ఇంప్రూవ్‌మెంట్

తల్లి ప్రతి రోజూ గంటల తరబడి అద్దం ముందు కూర్చుని చేసే తతంగమంతా అదే పనిగా చూస్తోంది. ఆరేళ్ళ మృదుల.

ఒక రోజు వుండబట్టలేక "మమ్మీ! ఆ నల్లగావుండే పెన్సిల్‌తో ఎందుకు కనుబొమలు దిద్దుకుంటావు?" అడిగింది.

"అది ఐబ్రో పెన్సిల్! దాంతో కనుబొమనిలా టచప్ చేస్తే — కనుబొమలు అందంగా. నిండుగా. ఎంతో సహజంగా. విగనిగా మెరుస్తూ వుంటాయి!" చెప్పింది తల్లి.

"మరి— మీగడలా ఉండే ఆ మందెందుకు ముఖానికి పులమటం?"

"ఇది మీగడ కాదు—స్నో! దీన్ని ముఖానికి రాస్తే ముఖచర్మం మెత్తబడి. సహజంగా కాంతివంతమై. ఎంతోఆకర్షణీయంగా వుంటుంది!"

"ముగ్గులా ఉండే ఈ పౌడర్— గట్టిగా కేక్‌లా ఉండే ఆ బాక్స్‌లోనివి దేనికి!?"

"అది ఏంజిల్ ఫేస్ పౌడరు....! ఇది ముఖానికిరాసి దానిమీద ఆ కేక్ ఓ కోటింగ్ ఇస్తే చామనచాయగా ఉండే ముఖంలో కొత్త తేజస్సు. ఓ ఆకర్షణ వస్తాయి!"

'మరి ఎర్రగావున్న ఈ సీసాలోదేమిటి?'

"ఇది లిప్‌స్టిక్! ఇది రాస్తే పెదిమలు ఎర్రగా నిగనిగమంటూ మెరుస్తూ. చూడ్డానికి ఎంతో ముద్దొస్తాయి!"

"ఈ ముక్కుపుడక. చెవి రింగులు. కళ్ళకాటుక ఇవెందుకు?"

"ఇవన్నీ అందాన్ని పెంపొందించేవేనే వెర్రి తల్లీ" అంది తల్లి-మృదుల చిలిపి ప్రశ్నలకు ఒకే సమాధానం అన్నట్టు.

"అయితే ఇన్ని వాడినా నీముఖం జాలోకోతి ముఖంలాగానే ఉందేం!" అంటూ ఏడ్పు మొదలుపెట్టింది మృదుల.

—బీబీజాన్

మందిర మకరందాలు

కృత్రిమ సౌందర్యం

ఈ రోజుల్లో అయితే ఇలా జరగడానికి వీల్లేదని మీరంటే అనవచ్చు. ఆ రోజుల్లో ఇలా జరగడంలో అబ్బురంలేదు. అందుకే ఇలాంటి ఊహ చేశాడు పద్యకారుడు. దాన్ని అలంకారికుడు ఎత్తిచూపడానికి వెనుకాడలేదు.

ఒక సత్రంలో ఇద్దరు మిత్రులు బసచేశారు. ఒకడు అర్భకుడు. మరొకడు కాస్త గడితేరినవాడు. ఆ సత్రంలోనే ఆ రాత్రి ఎదురుగా ఉన్న గదిలో ఒక దంపతులు బస చేశారు. ఆయన ఊళ్ళో పనిమీద వెళ్ళాడు. నలభైకి కొంచెం అవతలివేపు వయసులో ఉన్న ఆ యెలనాగ బాగా మేకప్ చేసుకుంది. కొంచెం మద్యం సేవించింది. ఈలవేస్తూ తాగుతూ ఇకిలిస్తూ పాడుతోంది.

అర్భకుడికి ఆవిడను చూడగానే వెర్రెత్తి పోయింది. నే నాగజాలను బ్రదర్. ఆ రంభను చేరందే నిలవలేను. అని బయల్దేరుతున్నాడు. మందువా ఏమో. ఆవిడమీద వెన్నెల తరళించిన కొద్దీ ఆవిడ హుషారుకూడా ఎక్కువగానే ఉంది. అదంతా బేరీజు వేసిన మిత్రుడు తాపీగా ఇలా అన్నాడు.

జ్యోత్స్నయా మధురసేన చ వితీర్ణతారుణ్యోత్సుక మనాః సా
వృద్ధాపి నవోదేవ పరవధూ రహహ హరతి తవ హృదయం ॥

వెన్నెలవల్లా మద్యంవల్లా తారుణ్యం ఉత్సాహం పొందిన ఆవిడ పెద్దవయసుదనీ వాళ్ళాయనకూడా కాసేపుంటే వస్తాడనీ నువ్వు గమనించక ఆవిడేదో పన్నెండేళ్ళ బాలా కుమారి అనుకొని మోజుపడుతున్నావు అని నాలుగు హకారాలు తగిలించి నవ్వాడతను. అక్కడికి ఆ కుర్రవాడాగే ఉంటాడు.

—సౌభరి

వేస్తున్నా అన్నం నయించడమే మానేసింది. చిటికెలో అయిందనిపించి గబగబా నాయరు దగ్గరికి వచ్చాడు.

నాయరు టక్కున లేచి నించున్నాడు. అప్పటికే తెచ్చి తనముందుర టేబులు మీదుంచిన కొబ్బరికాయ క్రిందున్న తాంబూలంలో ఐదు తెల్ల రూపాయలు పెట్టాడు. కొబ్బరికాయతో సహా తాంబూలం రెండు చేతుల్తో పట్టుకొని "పుచ్చుకోండి సామీ. మీరు విద్వాంసులు. మీకు కప్పులు కడిగే ఉద్యోగం ఇస్తానని అపచారం చేశాను. క్షమించండి" అన్నాడు.

అతనికి కాళ్ళు వణుకుతున్నాయి. కళ్ళు తిరుగుతున్నాయి. కొత్త హుషారులో కడుపులో నాలుగో వంతుకు మాత్రమే చేరిన మెరుకులు అంతకుముందే తాగిన నీళ్ళతో కలిసి గిరగిరా గిరగిరా తిరుగుతున్నాయి. కళ్ళనుంచి నీళ్ళు వస్తున్నాయి. "సార్—" ఏదో అనబోయాడు.

నాయరు రెండు చెవులూ మూసుకొన్నాడు "అలా అనకు సామీ. వీడు వట్టి వెధవ. పూటకు గతిలేక. ఇంటిలోంచి లేచిపోయి, ఈ ఆంధ్రాకి వస్తే అడుగో ఆ ఫొటోలో ఉన్న సామిని చూశావా? ఆయనెవరు? చంగల్పట్టు స్వామి నాథయ్యరు. దేవుడు. కప్పులు కడగటం దగ్గర్నించి ప్రారంభించి కౌంటరు దాకా తెచ్చి ఇరవై ఏళ్ళు నన్ను పోషించాడు. ఓనాడు దగ్గరికి పిలిచి 'ఒరే నాయరూ. నువ్విన్నాళ్ళ నుంచీ జీతం అడగలేదు. నేనివ్వలేదు. నువ్వు నా అంతటి వాడవయ్యావు. నీకు తగ్గ జీతం ఇవ్వలేను. తక్కువ జీతం ఇచ్చి ఇంకా ఋణపడలేను. ఏ నెల కానెల నీ జీతం బ్యాంకులో వేస్తూ వచ్చా. ఇదుగో నాలుగు వేలైంది. ఆంధ్ర



లోనే ఎక్కడైనా హోటల్ పెటుకు బతుకు" అన్నాడు. ఆయన దేవుడు సామీ. చిన్నప్పుడు సంస్కృతం చదువుకున్నాడుట. రోజూ రామాయణం పారాయణం చేసేవాడు. సంస్కృతం చదువుకొన్న వాళ్ళందరూ నాకాయనలాగే కన్పిస్తారు. సామీ" అని మరోసారి నమస్కరించాడు నాయరు.

* * *

"సరాసరి మీ దగ్గరకు వచ్చాను. నిజంగా ఈ ఉపకారం చెయ్యండి. నా ఈ చరిత్ర చెరిపి వేసుకొనేదెలా? మీరెంతో శ్రమపడి నాకు ఈ చదువు నేర్పారు. నేర్పించారు. అందుకు నేను కృతజ్ఞుణ్ణే. కాని ఇది మరిచిపోయేదెలా? దయచేసి చెప్పండి. మీ మేలు మరిచిపోను" అన్నాడు.

ప్రిన్సిపాలుగారు నిట్టూర్చారు. చెమర్చిన కళ్ళు చేతితో తుడుచుకొంటూ "నాయనా. ఓర్చుకో. మనం మనది కాని బండిలో ప్రయాణం చేస్తున్నాము. మధ్యలో బోల్తాకొట్టింది. లేదా, టిక్కెట్టు పారవేసుకొన్నాము. లేదా. జేబు కొట్టివేశారు. బాధ కలుగుతుంది కాని. ప్రయాణం ఆపం. ప్రక్కకు మళ్ళి. చుట్టుతిరిగో. బండి మార్చి. కాలినడకనో గమ్యంవైపే పోతాం.

"నీవు చదువుకొన్న చదువు కింకా లోకంలో ఎట్టి పూజ్యభావం ఉన్నదో చూశావా?

"నీ వనుకొన్న రీతినే. నీ వనుకొన్నప్పుడే నీకందరూ ఉత్తమియ్యాలనీ. ఇస్తారనీ నీవనుకోకు. నీకవసరం ఉండవచ్చు గాక. అది వేరు.

"నీవెలా ఉండాలని వాళ్ళనుకొంటున్నారో నీవెలా ఉంటే వాళ్ళు నీకు సాయపడతారో ఎప్పుడెవరు సాయపడతారో గమనించి, అలా ఉండి. వాళ్ళకు నీవల్ల కావలసింది నీవిచ్చి. —అంటే వాళ్ళు నీవుండాలనుకొనే విధంగా నీవుండి నీకు అవసరమైనది నీవు పుచ్చుకోవటం నేర్చుకోవాలి. దీనినే బ్రతుకుతెరువంటారు.

"మన బ్రతుకుతెరువు మనమే ఏర్పరచుకోవటం కష్టమే.

"నా యిష్టం నాది. నా యిష్టప్రకారమే బండి నడవాలంటే. అన్నప్పుడూ నడవదు.

"అలాగని అకార్యం చెయ్యమనను.

"అట్టి స్వభావం అలవరచుకొంటే. చరిత్ర చెరిపివేసుకోనక్కరలేదు. అది చెరిపినా చెరగదు. చెయ్యవలసినది చెరిపే ప్రయత్నం కాదు. మెరుగు పెట్టే ప్రయత్నం" అన్నారు.